
వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 09 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

❐ మూడోరోజు ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ,
ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్

-మిగతా 3 లో



### దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి

# చేయాలి

### తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది

- ❐ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- ❐ కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం
- ❐ మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు.
- ❐ ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ
బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో

-మిగతా 3 లో



## పదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు

- ❐ ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ❐ ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- ❐ 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ
గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో

-మిగతా 3 లో



## మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

- ❐ ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- ❐ 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సీఎం వెల్లడి
- ❐ మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్

-మిగతా 3 లో

### ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు

## మొదలుపెట్టిన ఈసీ

- ❐ ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్
- ❐ ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో,ఈసీ బిజీ

న్యూఢిల్లీ,
జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించనుంది.ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది.అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని

-మిగతా 3 లో

### స్థానిక ఎన్నికల్లో

# సత్తా చాటుదాం

### ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు

- ❐ కేసీఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి
- ❐ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు
- ❐ కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా

-మిగతా 3 లో



## ఆపరేషన్ సిందూర్ పై చర్చకు డేట్ ఫిక్స్

- ❐ ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ
- ❐ బిఎఎసిలో అంగీకరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో

-మిగతా 3 లో



### మొత్తం తెలంగాణ సమాజం మీద

## నిషేధాజ్ఞలు విధిస్తారా..

- ❐ ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారు
- ❐ గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- ❐ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే
- ❐ కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు.గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర

-మిగతా 3 లో

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- ❐ మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- ❐ హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి



హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ
: హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని

-మిగతా 3 లో

## శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడిన భారత్ ర్యాంక్..

❐ 59 దేశాలకు వీసా ఫ్రీ ఎంట్రీ




న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ
ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ స్థానం గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగుపడింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈసారి మూడు స్థానాలు మెరుగుపడి 77వ స్థానానికి చేరింది. అయితే, వీసా రహితంగా ప్రయాణించగల దేశాల సంఖ్య మాత్రం 62 నుంచి 59కి తగ్గింది. మలేసియా, ఇండోనేసియా, మాల్దీవులు, థాయ్‌లాండ్ వంటి దేశాలు వీసా లేకుండా ప్రవేశాన్ని అనుమతిస్తుండగా,

-మిగతా 3 లో

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

-ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా
-జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు
-తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఈసి దృష్టి



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**
ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు- తెలుస్తోంది. ఎన్నికల పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ- ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీ లో, మరొకరిని నోయిడా లో అదుపులోకి తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# కాల్పుల విరమణకు తానే కారణమని ట్రంప్ 25 సార్లు అన్నారు..

అయినా ప్రధాని మౌనం వీడట్లేదు : రాహుల్ గాంధీ






**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కు తాను మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నప్పటికీ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడట్లేదంటూ విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై కేంద్రం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో రాహుల్ మాట్లాడుతూ.. 'భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ చేయించింది నేనే అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారు. కాల్పుల విరమణ చేయించడానికి అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పని కాదు. కానీ, ఈ విషయంపై ప్రధాని ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదు. మౌనంగా ఉంటున్నారు. ఎందుకంటే అదే నిజం కాబట్టి' అని వ్యాఖ్యానించారు

# తప్పుడు మృతదేహాలు చేరాయి.

బ్రిటన్ కుటుంబాలు ఆరోపణ




**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంలో మరణించిన ఇద్దరు ప్రయాణికులకు సంబంధించి తప్పుడు మృతదేహాలు చేరాయని బ్రిటన్‌కు చెందిన రెండు కుటుంబాలు తెలిపాయి. తమవారి మృతదేహాలను సరిగా గుర్తించలేదని ఆరోపించాయి. బాధిత కుటుంబాల డీఎన్ఏతో ఆ రెండు మృతదేహాల డీఎన్ఏలు మ్యాచ్ కాలేదని బ్రిటన్ కుటుంబాల తరుపు న్యాయవాది జేమ్స్ హీలీ తెలిపారు. డీఎన్ఏ పరీక్షలు తర్వాత 12 లేదా 13 అవశేషాలు బ్రిటన్‌కు పంపినట్లు చెప్పారు. అయితే వాటిలో రెండు మృతదేహాలు సంబంధిత కుటుంబాల డీఎన్ఏతో మ్యాచ్ కాలేదని ఆయన వెల్లడించారు. పరిహారం విషయంలో కూడా బ్రిటన్ కుటుంబాలు పలు ఆరోపణలు చేశాయి.కాగా, ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నట్లు టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా సంస్థ తెలిపింది. అయితే మృతదేహాల తారుమారు గురించి అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. జూన్ 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై కూలి పేలిపోయింది. విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. కొందరు స్థానికులు కూడా ఈ ప్రమాదంలో చనిపోయారు.

# చైనీయులకు టూరిస్ట్ వీసాల జారీ ప్రక్రియ పునఃప్రారంభం



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**
అరుణాచల్ ప్రదేశ్‌లోని గల్వాన్ లోయలో ఘర్షణల తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా చైనా పౌరులకు జారీ చేసిన పర్యాటక వీసాలను భారత్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో దాదాపు ఐదేళ్ల తర్వాత చైనీయులకు పర్యాటక వీసాల జారీ ప్రక్రియను పునఃప్రారంభించనున్నట్లు చైనాలోని భారత రాయబార కార్యాలయం తాజాగా ప్రకటించింది. జులై 24 నుంచి చైనా పౌరులకు పర్యాటక వీసాలు జారీ చేయనున్నట్లు తెలిపింది.గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్న విషయం తెలిసిందే. దీంతో చైనాపై పలు ఆంక్షలు విధించింది. వందలాది చైనీస్ యాప్‌లను భారత్ నిషేధించింది. ఇరు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులను కూడా రద్దు చేసింది. అయితే, ప్రస్తుతం ఇరు దేశాలు సంబంధాలను మెరుగుపరుచుకునే విధంగా ప్రయత్నాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లఢఖ్ సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం, నేరుగా విమాన సర్వీసులు పునరుద్ధరణ, కైలాస మానససరోవర్ యాత్ర పునఃప్రారంభం వంటి విషయాల్లో రెండు దేశాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి.

# పాక్ విమానాలకు గగనతల నిషేధం మరోసారి పొడిగింపు



**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానాలకు మన గగనతల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఆగస్టు 23 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విమానాలకు గగనతల నిషేధాన్ని విధిస్తూ ఏప్రిల్ 30న కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. అనంతరం దీన్ని పొడిగిస్తూ వస్తున్నది. తాజాగా మరోసారి పొడిగించింది. ఈ విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.మరోవైపు, పాకిస్థాన్ కూడా భారత విమానాలకు తమ గగగతల నిషేధాన్ని పొడిగించింది. ఆగస్టు 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. ఈ నిషేధం ఆగస్టు 24 తెల్లవారుజామున 5:19 గంటల వరకూ అమల్లో ఉంటుందని పాకిస్థాన్ విమానాశ్రయ అథారిటీ తెలిపింది. కాగా, పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాక్ ఏప్రిల్ 24న గగనతల నిషేధాన్ని విధించిన విషయం తెలిసిందే.

# విచారణ నుంచి తప్పుకున్న సీజేఐ గవాయ్

**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ పిటీషన్‌పై విచారణలో పాల్గొనడం లేదని సీజేఐ గవాయ్ అన్నారు. ఢిల్లీలోని తన నివాసంలో భారీ స్థాయిలో నోట్ల కట్టలు దొరికిన కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# నువ్వొక బచ్చాగాడివి, నీకేం తెలుసు'

అసెంబ్లీలో తేజస్విపై మండిపడ్డ బీహార్ సీఎం



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**
బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ , ఆర్జేడీ అగ్రనేత , ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తేజస్వియాదవ్ మధ్య అసెంబ్లీ లో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బీహార్ ఓటర్ల జాబితాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా తేజస్వియాదవ్ తన గళం వినిపించారు. కానీ ఎస్ఐఆర్‌ను సమర్థిస్తూ సీఎం నితీశ్ వాగ్వాదానికి దిగారు. ఓ సందర్భంలో నితీశ్ కుమార్ ఆగ్రహంతో ఊగిపోతూ.. 'నువ్వొక బచ్చాగాడివి, నీకేం తెలుసు..?' అని తేజస్విపై మండిపడ్డారు.ముందుగా తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. 'నేను కేవలం ఒక నాలుగు విషయాలు అడుగుతా. ఓటర్ లిస్టును గత ఫిబ్రవరిలో ఒకసారి ప్రచురించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రివిజన్ జరగాల్సింది. కానీ అందుకు బదులుగా అసెంబ్లీ ఎన్నికలవేళ ఇప్పుడు రివిజన్ చేస్తున్నారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు కోసం 11 రకాల డాక్యుమెంట్‌లు అడుగుతున్నారు. పేదలు, నిరక్షరాష్యులకు ఆ 11 రకాల డాక్యుమెంట్లను కేవలం 25 రోజుల్లో సిద్ధం చేసుకోవడం సాధ్యమా..? ఇది పేదలకు, నిరక్షరాష్యులకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థికభారంగా మారింది. ఎన్నికల సంఘం తీరుతో పేదలు ఎన్నికలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఓటు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. ఆ హక్కును ఈసీ పేదలకు దూరం చేస్తోంది.' అని విమర్శించారు. దాంతో ఆగ్రహించిన సీఎం తేజస్విపై విమర్శలతో విరుచుకుపడ్డారు. 'నువ్వేం మాట్లాడుతున్నావ్. ఇలా ఎందుకు మాట్లాడుతున్నావ్. నువ్వు పిల్లవాడిగా ఉన్నప్పుడు నీ తల్లిదండ్రులిద్దరూ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. అప్పుడు పరిస్థితి ఎలా ఉండేదో నీకు తెలుసా..? మీరు మంచిగా పని చేయడంలేదనే మేం దూరం జరిగాం. ఈ ఏడాది ఎన్నికలు జరుగనున్నాయి. ఏం చేయాలో ప్రజలు తేల్చుకుంటారు. మా ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసింది. ఇలాంటి వాళ్లు (తేజస్వియాదవ్‌ను ఉద్దేశించి) ఓట్ల కోసం ఏదైనా మాట్లాడుతారు. మీ హయాంలో మహిళలకు ఏమైనా మేలు జరిగిందా..? మేం మహిళల కోసం ఎంతో చేశాం. ముస్లింల కోసం ఆర్జేడీ చేసిందేమీ లేదు. మేం ముస్లింల క్షేమం కోసం పనిచేస్తున్నాం. నువ్వు కేవలం ఒక బచ్చాగాడివి, నీకేం తెలుసు..? ఆర్జేడీ హయాంలో సాయంత్రం అయితే పట్నాలో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావడానికి భయపడేవారు. మేం చేసిన అభివృద్ధి పనులతో ఈ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తాం.' అని నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాగా బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై పార్లమెంట్‌లో కూడా గత మూడు రోజులుగా రభస జరుగుతోంది. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో ఉభయసభలు ఎలాంటి చర్చ లేకుండానే వాయిదా పడుతున్నాయి.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

(మొదటి తరువాయి)

తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

(మొదటి తరువాయి)

హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి తరువాయి)

తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు-వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు-పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు- ప్రభుత్వాన్ని, ఇటు- పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు-కుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు- చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్‌గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు- కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి తరువాయి)

పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

## మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా..

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు.

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి తరువాయి)

ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

## పదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు

(మొదటి తరువాయి)

ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఈసీ

(మొదటి తరువాయి)

పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ ఈ నెల 21న రాత్రి రాష్ట్రపతికి తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈ నెల 22న ఆ రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

## ఆపరేషన్ సిందూర్ పై చర్చకు డేట్ ఫిక్స్

(మొదటి తరువాయి)

దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.

## శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడిన భారత్ ర్యాంక్..

(మొదటి తరువాయి)

శ్రీలంక, మకావు, మయన్మార్ వంటి కొన్ని దేశాలు భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో సింగపూర్ పాస్‌పోర్టు అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. అయితే, ఈ సారి సింగపూర్ మాత్రమే టాప్ ర్యాంక్ సాధించింది. ఈ దేశ పాస్‌పోర్టుతో 193 దేశాలకు వీసా అవసరం లేకుండానే ప్రయాణించొచ్చు. ఇక ఈ జాబితాలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు రెండోస్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 190 దేశాలను చుట్టిరావొచ్చు. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్‌లు మూడో స్థానంలో ఉన్నాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 189 దేశాల్లో వీసా లేకుండానే ప్రయాణాలు సాగించొచ్చు. ఆస్ట్రియా, బెల్జియం, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్వీడన్ సంయుక్తంగా 4వ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్, గ్రీస్, స్విట్జర్లాండ్ 5వ స్థానంలో ఉన్నాయి. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ చిట్ట చివరి స్థానంలో నిలిచింది. ఆదేశ పాస్‌పోర్టుతో కేవలం 25 దేశాలకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ ఉంటుంది.

## సంపాదకీయం

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖార్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు

తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# కేంద్రం బీసీ బిల్లు ఆమోదించాలి

- ముస్లిం రిజర్వేషన్ల సాకుతో రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు
- దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన
- ఓబీసీ రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడంపై ఆలోచిస్తున్నాం
- కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ :ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ–ప్రజా స్వేచ్ఛ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. బుధవారం నాడిక్కడ తన అధికారిక నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ ,కుల సర్వే జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు.సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్‌ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని ఆయన గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజరు ముస్లింలను సాకుగా చూపుతున్నారని సీఎం మండిపడ్డారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్‌ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయనీ బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# లైంగికంగా తృప్తిపరచడం లేదని.. భర్తను చంపిన భార్య

న్యూఢిల్లీ,–ప్రజా స్వేచ్ఛ

తనను లైంగికంగా సంతృప్తిపరచడం లేదని కట్టుకున్న భర్తనే ఓ భార్య దారుణంగా హత్య చేసింది. అనంతరం తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని ఓ కట్టుకథ అల్లింది. కానీ అనుమానం వచ్చిన పోలీసులు తమదైన స్టైల్‌లో దర్యాప్తు చేయగా అసలు విషయం బయటకొచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఘోరం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీకి చెందిన మొహమ్మద్ షాహిద్ అలియాస్ ఇర్ఫాన్ (32), ఫర్జానా ఖాన్(29) భార్యాభర్తలు. తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతూ ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని నిహాల్ విహార్ ప్రాంతంలోని సంజయ్ గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చింది. ఇర్ఫాన్‌ను పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. అయితే ఇర్ఫాన్ శరీరంపై గాయాలు గమనించిన వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇర్ఫాన్ ఎలా



చనిపోయాడని ఫర్జానాను పోలీసులు ప్రశ్నించగా.. తన భర్త కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించింది. అయితే పోస్టుమార్టం నివేదికలో మాత్రం ఆ గాయాలు ఇర్ఫాన్ చేసుకున్నవి కాదని.. ఎవరో గాయపరిచి ఉంటారని తేలింది. దీంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఫర్జానాపై అనుమానం వచ్చి.. ఆమె ఫోన్ చెక్ చేయగా.. బ్రౌజింగ్ హిస్టరీ డిలీట్ చేసి ఉంది. దీంతో ఆమె ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించగా విస్తుపోయే నిజాలు తెలిశాయి.అల్యూమినియం ఫాస్పైడ్ వంటి విషపూరిత పదార్థాల ఉపయోగం, దాని ప్రభావాల గురించి ఫర్జానా గూగుల్‌లో సెర్చ్ చేసినట్లుగా ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. దీంతో ఫర్జానాను పోలీసులు తమ స్టైల్‌లో విచారించగా.. నేరాన్ని అంగీకరించింది. తన భర్త లైంగిక సంతృప్తి ఇవ్వడం లేదని.. ఆ కారణంతోనే అతన్ని చంపేయాలని నిర్ణయించుకున్నట్లుగా పోలీసులకు ఫర్జానా చెప్పింది. కాగా, ఇర్ఫాన్ మృతదేహంపై శరీరంపై మూడు లోతైన గాయాలు ఉన్నాయని, ఒకటి గుండెను చీల్చుకుంటూ వెళ్లిందని పోలీసులు తెలిపారు. పేగులపై అనేక గాయాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ హత్య వెనుక ఇంకా ఏదైనా కారణం ఉందేమోన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

శేరి లింగంపల్లి ,–ప్రజా స్వేచ్ఛ

ప్రత్యేకంగా కలిసి విష్ చేసిన శేరిలింగంపల్లి యువనేత జన్మదినం సందర్భంగా కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ అందజేత శేరిలింగంపల్లి నేతలంతా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు పేదలకు తమ వంతు సహాయం చేయాలని తెలిపిన రవీందర్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. నందినగర్ లోని ఆయన నివాసం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ 49వ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కలిసి విష్ చేశారు. అలాగే కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్, ఆయన భార్య శైలిమతో కూడిన గీచిన చిత్ర పటాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా



అభినందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని, విశ్వనగరం గా మార్చారని కొనియాడారు. పేదల కోసం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంతో అండగా నిలిచారాని గుర్తు చేశారు. తన జన్మదినం సందర్భంగా ఖర్చులు పెట్టకుండా.. గిఫ్ట్ లు తనకు ఇవ్వొదని, అదే డబ్బులతో పేదలకు సహాయం చేయాలి అని పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. తాను సైతం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలిచారాని చెప్పారు. పార్టీ నేతలు సైతం పేదలకు సహాయం చేస్తూ అండగా నిలవాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, పేదలకు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. రానుంది భారాస ప్రభుత్వమేనని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## అమ్మవార్లకు మొక్కులు చెల్లించిన ఫ్రెండ్స్ అసోషియేషన్



మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ

ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆషాడ మాసం చివరి రోజున పట్టణంలోని మహాలక్ష్మి అమ్మ , ఐదు చేతుల పోచమ్మ ఆలయాలలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు యూత్ సభ్యులు అమ్మవార్లకు యాటలు కోసి నైవేద్యం సమర్పించారు. సంవత్సరమంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలను ఏ వ్యాధి బాధలు లేకుండా కాపాడాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి సోగాల అంజి, ఉపాధ్యక్షులు వాల్గోట్ నరేష్, చిట్యాల అరుణ్, కోశాధికారి కమటం భరత్, గౌరవ సలహాదారు సిర గంగాధర్, సహాయ కార్యదర్శి అల్లకట్టు సత్యనారాయణ, బిజెపి కిషన్ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్, ఆర్ఎన్ ఇన్స్టిట్యూట్ అధినేత రాంపల్లి నాగేశ్వర్, ముద్దుల చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన.వాకిటి అనంతరెడ్డి



ప్రజా స్వేచ్ఛ వలిగొండ ( ప్రతినిధి)

మండల పరిధిలోని అరూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నల్ల సాయిలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు రూ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పోలపాక నరసింహ,సెవధల్ ఉపాధ్యక్షుడు కోపుల బాలరాజు,పాల సంఘం డైరెక్టరులు రెబస్ సత్తయ్య ,దమెర అంజయ్య,జినుకల మల్లేష్,మర్రి ముత్యాలు, ,చిలకమరి శ్రీనివాస్ చారి,సతిరెడ్డి,జినుకలబాలరాజు,బాలనరసింహ, బత్తిని వెంకట్, ఆకుల మచ్చగిరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసులో కీలక పరిణామం





రాజమండ్రి,కాకినాడ -ప్రజా స్వేచ్ఛ

తదుపరి విచారణ కు ఆదేశించిన రాజముండ్రి ఎస్. సి,ఎస్.టి కోర్టు 90 రోజుల్లో సపిల్మెంటరి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశం డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం డోర్ డెలివరీ కేసును పునర్ విచారణ చేయాలని సుబ్రహ్మణ్యం తల్లి తండ్రివీధి నూకరత్నం,వీధి సత్యనారాయణ ల తో కలసి పిట్టా వర ప్రసాద్ 28-1-25న, ఏప్రియల్ 3న కాకినాడ ఎస్.పిజి.బిందు మాదవ్ కలసి వేడుకొన్న ఫలితంగా ఎస్.పి.ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఏప్రిల్ 10 తేదీన కలసి వినతి పత్రం అందించెందుకు అవకాశం కల్పించారు.మేము చెప్పిన ప్రతీవిషయం శ్రద్ద గా విన్న డి జి పి ప్రతేక విచారణధికారిగా మనీష్ పాటిల్ ఐపీఎస్ నియమించారుఅప్పటికే ఛార్జ్ సీట్ దాఖలు చేసి ఉండడం వల్ల పునర్విచారణకు రాజముండ్రి ఎస్.సి,ఎస్.టి కోర్టు అనుమతి తప్పనిసరిగా కావాలసి ఉంది.దాని కోసం వేసిన పీటీషన్ పై వాదో పవాదన ల అనంతరం ఈ రోజు ఇచ్చిన తీర్పు పట్ల వీధి నూక రత్నం,వీధి సత్య న్నారాయణ,పిట్టా వర ప్రసాద్ హర్షం వ్యక్తం చేసారు.

## ఫుడ్ పాయిజన్ అయి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి

గత రెండు రోజుల క్రితం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.కాలనీ నందు బోనాల పండుగకు తెచ్చుకున్న మాంసం తిని ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రి పాలైన ఒక కుటుంబ సభ్యులను బుధవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారు చికిత్స పొందుతున్న హాస్పిటల్ వెళ్లి బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పది మందిలో ఒకరు అయిన శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.బోనాల పండుగ సమయంలో తెచ్చుకున్న మాంసం చికెన్,బోటిని ఫ్రిడ్జిలో పెట్టి మరుసటి రోజు మాంసం తిన్న తర్వాత వాంతులు,విరోచనాలతో హాస్పిటల్ నందు చేరిక కావడం జరిగింది అని దానిలో భాగంగా ప్రస్తుతం ఏడు మంది ఆరోగ్యం నిలకడగా ఉండి ప్రస్తుతానికి కొలుకుంటున్నారు అని,మరో ఇద్దరి పరిస్థితి రెండు,మూడు రోజుల్లో మెరుగుపడుతుంది అని తెలిపారు.అందరూ త్వరగా కోలుకోవాలని కోరారు.ప్రభుత్వం వారిని ఆదుకోవాలని.అలాగే డీ.ఏం.హెచ్.ఓ.తో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు.

## మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు



మోటకొండూరు -ప్రజా స్వేచ్ఛ

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పలహారం బండి ఊరేగింపు వేడుకల లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్



ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి

తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ విలేజ్‌లో పలు భక్తి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాచమల్ల కుటుంబ సభ్యులు ఆహ్వానం ను స్వీకరిస్తూ ఘనంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ యలమంచి ఉదయ్ కిరణ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అలాగే, ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం లో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ , మన్నేపల్లి సాంబశివరావు, తాంద్ర రాంచందర్ గౌడ్, దోర్నాల రవికుమార్ గౌడ్, నవీన్ నేత, శరత్, ఎం.ఆర్కే చౌదరి, నాని, వంశీ, వినోద్, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, తులసి, అభిజీత్, సతీష్, సింహాచలం తదితర యువనాయకుల తో కలిసి ఉత్సాహభరితంగా పాల్గొన్నారు.భక్తి, ఐక్యత మరియు సామూహిక తత్వంతో సాగిన ఈ శోభాయాత్రలు మియాపూర్ ప్రాంతంలో సాంస్కృతిక శోభను పునరుజ్జీ వం పోశాయి. తెలంగాణ పరంపరల గొప్పతనాన్ని ప్రజలకు చాటి చెప్పిన ఈ వేడుకలు విజయవంతంగాముగిశాయి.


## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట-ప్రజా స్వేచ్ఛ

రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు సుభాష్ సెంటర్ లో కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ నాయకులు పున్న రమేష్ మొహమ్మద్ నాసర్ గోదాస్ పృథ్వీరాజ్ మొహమ్మద్ రెహాన్ సాల్వేర్ లింగం జెల్లా వెంకటేశం కొత్తపల్లి అబ్రహం కుమార్ మొహమ్మద్ అక్రం కోట సుధాకర్ బొడ్డు శంకరయ్య గురుకుశివ బత్తుల నవీన్ కుమార్ కేశవదాసు వెంకటేశం మీర్జా బషీర్ బేగ్ మొహమ్మద్ మన్సూర్ అలీ కొమ్ము శేఖర్ గొలుసుల ప్రసాద్ మేడి శంకరయ్య మహమ్మద్ మహబూబ్ అలీ మీర్జా ఖదీర్ బేగ్ మొహమ్మద్ కరీం చింతల కృష్ణ మహమ్మద్ రిజ్వాన్ మొహమ్మద్ అజార్ కక్కినేని రవీందర్ మహమ్మద్ జానీ గాదె నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులపై అధికారుల నిర్లక్ష్యం






-ప్రజా స్వేచ్ఛ
రామన్నపేట ప్రతినిధి

రామన్నపేట మండలంలో ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని ఒకవైపు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే మంత్రులు ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లు తమ అకౌంట్లో పడుతుందని చెప్పిన, అధికారులు మాత్రం దాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నిదానపల్లి గ్రామంలో రెండో విడత కార్యక్రమంలో బత్తిని కలమ్మ బీస్మెంట్ లెవెల్ ఫోటో 10 వ తారీకు గురువారం పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఫోటోలు అప్లోడ్ చేసిన అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు రెండు వారాలు దాటిన బిల్లు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే టి.మేఘ రెడ్డి

పాల్గొన్నా టి.సాయిచరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా

వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం, మల్కుమియన్ పల్లి గ్రామం. వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1.20,000/-, విలువగల ఎల్ఓసి నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ,ఎల్ఓసి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన,ఆయన ప్రభుత్వం తరపున 1లక్షా 20 వేల రూపాయల విలువగల ఎల్ఓసి ని, మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. తమ వైద్య సేవ కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి, బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మండల నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి,జిల్లా దిశా కమిటీ మెంబెర్ మూడవత్ రవి నాయక్,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈడిగి నాగేంద్రమ్మ మృతదేహానికి నివాళులర్పించిన బీసం చెన్నకేశవరెడ్డి

ఉమ్మడి పాలమూరు జిల్లా సి డి సి మాజీ చైర్మన్



-ప్రజా స్వేచ్ఛ కొత్తకోట /వనపర్తి జిల్లా ప్రతినిధి

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఈడిగి నాగేంద్రమ్మ అకాల మరణం చెందినారు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా సి డి సి మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి,11వ వార్డు ఇంచార్జ్ నారమన్ అయ్యన్న, హుట హుటిన మృతురాలి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వీరితో పాటు లచ్చ గౌడు,రమేష్, లచ్చ గౌడ్,తదితరులు నివాళులు అర్పించారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,పలువురు బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించారు.పెద్దమందడి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సూర లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారుడు వెంకటస్వామితో ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పెద్దమందడి ఎంపిటిసి సభ్యురాలు చెన్నమ్మ,భర్త పుల్లన్న ఇటీవల అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బుధవారం పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి తండ్రి ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఆయన పెద్దమందడి మండల కేంద్రంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజుల్లో అస్వస్థతకు గురై ఉన్నాడని కోలుకోకపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. అనంతరం పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు.గత పది రోజుల క్రితం కుడికాలకు గాయమై ఇంటికి పరిమితమైన మణిగిల్ల శివ యాదవ్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.సాయి చరణ్ రెడ్డి,మాజీ ఎంపీపీ.టీ.రఘుప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్,మాజీ ఎంపిటిసి లు,రామ్ చంద్రయ్య గౌడ్, నర్సింహా రెడ్డి,మాజీ జడ్పీటీసీ కె.వెంకట్ స్వామి,గ్రామ మాజీ సర్పంచ్ కె.వెంకట్ స్వామి,అల్వాల మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి,టైలర్ రవి, ఐ.ప్రవీణ్ రెడ్డి,రాఘవేందర్,అమ్మ పల్లె బాలు,మనిగిల్ల రాము యాదవ్,గట్టు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అమ్మవారి పళహారం బండి ఊరేగింపు కార్యక్రమం



ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి

హఫీజ్ పెట్ డివిజన్ బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి పళహారం బండి ఉరేగింపు కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా జరుగింది.ఈ కార్యక్రమాన్ని అశేష భక్తజనం,అభిమానులు,నాయకులు,మరియు ప్రముఖుల మధ్య ఎంతో జయప్రదంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ప్రత్యేకంగా పాల్గొన్న పోట్టెలు,నృత్య కళాకారులు,భక్తులు మరియు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు పి ఏ సి చైర్మన్ గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, సినీ నటుడు మంచు మనోజ్, కార్పొరేటర్లు జగదీశ్వర్, రాగం నాగేందర్ యాదవ్, ఉపలపాటి శ్రీకాంత్,మిర్యాల్ల రాఘవరావు తదితర ప్రముఖులకు మా కృతజ్ఞతలు. ఆశీస్సులు,స్నేహం, ప్రోత్సాహం ఇలా ఎప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నట్లు బాలింగ్ గౌతమ్ గౌడ్ (109 డివిజన్) తెలిపారు

# వీసీ ప్రసన్నశ్రీ కి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుబ్బకృష్ణ స్మారక అవార్డు

-వీసీ ప్రసన్నశ్రీ కి ప్రశంసల వెల్లువ




ప్రజా స్వేచ్ఛ కాకినాడ ప్రతినిధి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీకి ప్రతిష్టాత్మక ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుబ్బకృష్ణ స్మారక అవార్డు 2025 ప్రదానం చేశారు.బుధవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో వర్చువల్ గా అవార్డు ప్రదానం కార్యక్రమం జరిగింది. భారతదేశంలో గిరిజన భాషలు మరియు లిపి అభివృద్ధికి ఆమె చేసిన అసాధారణ కృషికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్నశ్రీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుబ్బకృష్ణ స్మారక ఉత్తమ కమ్యూనిటీ భాషా శాస్త్రవేత్త అవార్డు 2025 లభించింది.

మణిపూర్‌లోని ఇంఫాల్ (నార్త్)లోని క్లాసిక్ హెూటల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ పాపులేషన్ ఎడ్యుకేషన్‌లో ఈ అవార్డును ప్రదానం చేశారు. దీనిని డైరెక్టరేట్ ఆఫ్ రీజినల్ ఇండియన్ లాంగ్వేజెస్ అండ్ రీసెర్చ్ ( DRILR ), మణిపూర్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ మరియు అపుంబా ఇరెయిపక్కి మహేయిరోయ్ సిన్‌పాంగ్‌లుప్ ( AIMS ) సంయుక్తంగా నిర్వహించాయి. ఆంధ్రప్రదేశ్ మరియు భారతదేశం అంతటా అంతరించిపోతున్న గిరిజన భాషల సంరక్షణ మరియు పునరుజ్జీవనానికి విశేష కృషి చేసిన 19 కొత్త గిరిజన లిపిలను కనిపెట్టడంలో ఆమె మార్గదర్శక పరిశోధన మరియు అంకితభావానికి ప్రొఫెసర్ ప్రసన్న శ్రీ ని అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక రాష్ట్ర విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన మొదటి గిరిజన మహిళగా ఉండడం హర్షణీయమని ప్రశంసించారు. ఈ గుర్తింపు ప్రసన్నశ్రీ విద్య పరిశోధన ప్రతిభను, సమాజ సేవను మరియు విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను కూడా ప్రతిబింబిస్తుంది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి జాతీయ గౌరవాన్ని తెచ్చిపెట్టినందుకు మరియు అణగారిన భాషా సమాజాల ఉద్ధరణలో ఆమె నిరంతర కృషికి ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీకి విశ్వవిద్యాలయ అధికారులు,అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి,ఆచార్య బి జగన్మోహన్ రెడ్డి,డా.కె. రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రేపు రాష్ట్ర క్యాబినెట్ భేటీ



**స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై ప్రధాన చర్చ**

**సంక్షేమ, అభివృద్ధి పథకాల నిధుల సమీకరణకు కసరత్తు**

**వానాకాలం పంటసాగు, ఎరువులపై సమాలోచనలు**

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర మంత్రి వర్గం శుక్రవారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన. హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు జరిగే సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో ప్రతి 15 రోజులకొకసారి మంత్రి వర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రభుత్వం శుక్రవారం క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌పై క్యాబినెట్ భేటీలో ప్రధాన చర్చ జరిగే అవకాశం ఉంది. వానాకాలం పంటసాగు, ఎరువుల కొరతపై సమావేశంలో చర్చించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న విచారణలపై ఈ సమావేశం చర్చించనుంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల నిధుల సమీకరణపె క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించనుంది. వివిధ శాఖల అధికారులు మంత్రి వర్గం పరిశీలన కోసం ఆమోదించబడిన అజెండా అంశాలను గురువారం సాయంత్రానికి అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు బుధవారం సర్క్యులర్ జారీ చేశారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు





ప్రజా స్వేచ్ఛ-శేరిలింగంపల్లి ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో బాగంగా మంగళవారం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచ మల్ల నాగేశ్వర్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, నల్ల సంజీవ్ రెడ్డి, బాల్లింగ్ యాదగిరి గౌడ్,వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, బండారు రాంచందర్ ముధిరాజ్,, రాచమల్ల రవి గౌడ్, రాచమల్ల శ్రీనివాస్ గౌడ్ , రాచమల్ల మురళి గౌడ్ ,చేగురి కిషోర్ గౌడ్,పుట్టా వినయ్ కుమార్ గౌడ్,తాంద్ర వెంకటేష్ గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్, తాంద్ర శంకర్ గౌడ్,తాంద్ర రమేష్ గౌడ్, తాంద్ర శ్రీనివాస్ గౌడ్, తాంద్ర సాయి గౌడ్,తాంద్ర బిక్షపతి గౌడ్, తాంద్ర మహిపాల్ గౌడ్,తాంద్ర వేణు జైరాం , యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,కందికొండ శ్రీనివాస్ గౌడ్, బండారు మోహన్ ముధిరాజ్, బండారు మహేందర్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్,తిరుపతి,మానేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సత్యారెడ్డి, ప్రకాష్ గౌడ్, ప్రీతం గౌడ్, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రూ.10 వేల డౌన్ పేమెంట్‌తో దేశంలో అత్యధికంగా అమ్ముడైన బైక్..

### మైలేజీ 73 కి.మీ



హీరో స్ప్లెండర్ ప్లస్ అనేది భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న బైక్. గత నెలలో ఈ బైక్ 3 లక్షల 31 వేలకు పైగా అమ్ముడైందని నివేదికలు చెబుతున్నాయి. మీరు హీరో స్ప్లెండర్ ప్లస్ కొనాలని ప్లాన్ చేస్తుంటే మీకు పరిమిత బడ్జెట్ ఉంటే ఈ బైక్ EMI ప్లాన్ గురించి తెలుసుకోండి.మీరు కేవలం 10 వేల రూపాయల డౌన్ పేమెంట్‌తో హీరో స్ప్లెండర్ ప్లస్‌ను కొనుగోలు చేసి, ఆపై ప్రతి నెలా EMI చెల్లించి కొనుగోలు చేయవచ్చు. ఈ బైక్‌పై రుణం తీసుకుని కొనుగోలు చేయాలంటే ఎంత EMI చెల్లించాల్సి ఉంటుంది? దానితో పాటు దానిపై మీరు ఎంత వడ్డీ చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం.బైక్‌దేఖో వెబ్‌సైట్ ప్రకారం.. ఢిల్లీలో హీరో స్ప్లెండర్ ప్లస్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 77,176. మీరు దీన్ని ఢిల్లీలో కొనుగోలు చేస్తే మీరు RTO (రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్) కోసం రూ. 6,475, ఇన్సూరెన్స్ రూ. 6,950 చెల్లించాలి. ఈ అదనపు ఖర్చులతో బైక్ ఆన్-రోడ్ ధర దాదాపు రూ. 91,541 అవుతుంది.ప్రతి నెలా ఎంత EMI చెల్లించాలి?: మీరు రూ.10,000 డౌన్ పేమెంట్ చెల్లించి మిగిలిన మొత్తంపై రూ.81,541 రుణం తీసుకోవాలి. ఈ రుణంపై వార్షిక వడ్డీ రేటు 9.7 శాతం అయితే, మీరు 36 నెలల పాటు ప్రతి నెలా దాదాపు రూ.2,620 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఈ బైక్ లోన్‌ను 4 సంవత్సరాలకు తీసుకుంటే ఈఎంఐ మొత్తం దాదాపు 2 వేల రూపాయలు అవుతుంది. అదేవిధంగా ఈ లోన్‌ను 5 సంవత్సరాలకు తీసుకుంటే అదే మొత్తం రూ. 1 వేల 720 అవుతుంది.ఇక మైలేజీ విషయానికొస్తే.. హీరో స్ప్లెండర్ ప్లస్ బైక్ లీటరుకు 73 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని ARAI పేర్కొంది. 9.8 లీటర్ ఇంధన ట్యాంక్‌తో ఇది సుదూర ప్రయాణాలకు కూడా అనుకూలంగా ఉంటుంది. ఫుల్ ట్యాంక్‌తో ఈ బైక్‌ను 715 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. ఇంకో విషయం ఏంటంటే ప్రాంతాలను బట్టి ధరల్లో తేడా ఉండవచ్చు. అలాగే వడ్డీ రేట్లలో కూడా తేడా వల్ల ఈఎంఐ కూడా పెరగవచ్చని గుర్తించుకోండి.

## శ్రావణ మాసం వేళ మహిళలకు బిగ్ షాక్..
## ఇప్పుడు తులం గోల్డ్ రేటు ఎంతో తెలిస్తే..!

బాబోయ్ బంగారం భగ్గుమంటోంది గోల్డ్ ప్రియులకు షాకిస్తూ ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. వచ్చేది శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస పండుగల నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా బంగారం కొనేందుకు ప్లాన్ చేస్తుంటారు. కానీ, ఊహించని విధంగా పసిడి పరుగులు తీస్తోంది. గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

భారతదేశం - ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.10,130లకు చేరుకుంది. అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.9,286లు. కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,598లకు చేరింది.



-ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,450, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.93,010 లుగా ఉంది.

- ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 ఉంది.

- చెన్నైలో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉండగా.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది.

- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉంటే.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

## భారత వృద్ధికి టారిఫ్‌ల దెబ్బ

### జిడిపి అంచనాలకు ఎడిబి కోత
### ఈ ఏడాది 6.5 శాతమే




**చెన్నయ్**

భారత వృద్ధి రేటు అంచనాలకు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) కోత పెట్టింది. ఎడిబి తన తాజా ఆసియన్ డెవలప్‌మెంట్ అవుట్‌లుక్ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత జిడిపి 6.5 శాతానికే పరిమితం కానుంది. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా పేర్కొంది. అమెరికా ఇటీవల అమలు చేసిన టారిఫ్ విధానాలు భారత ఎగుమతులను ప్రభావితం చేయడమే ఈ తగ్గింపుకు ప్రధాన కారణం. అయినప్పటికీ.. బలమైన దేశీయ డిమాండ్, అనుకూల రుతుపవనాలు, దృఢమైన సేవల రంగం భారతదేశాన్ని ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెడతాయని ఎడిబి పేర్కొంది. వచ్చే ఏడాది 2026-27లో 6.7 శాతం వృద్ధి ఉండొచ్చని తెలిపింది. 2025-26లో ద్రవ్యోల్బణం 3.8 శాతంగా ఉండొచ్చు. 2026లో ఆసియా 4.6 శాతం పెరగొచ్చు. ఇంతక్రితం ఈ అంచనా 4.7 శాతంగా ఉంది.

## భారత్‌దే వన్డే సిరీస్

### -మూడో వన్డేలో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం
### -ఆరు వికెట్లతో క్రాంతి గౌడ్ విజృంభణ





**చెస్టర్ లీ స్ట్రీట్**

ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచకప్ టోర్నీకి ముందు భారత మహిళల జట్టు సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. టీ20 సిరీస్ గెలిచి కొత్త చరిత్ర సృష్టించిన టీమ్‌ఇండియా వన్డే సిరీస్ దక్కించుకుని ఔరా అనిపించింది. మంగళవారం అర్ధరాత్రి ముగిసిన మూడో వన్డేలో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 319 పరుగుల లక్ష్యఛేదనలో యువ పేసర్ క్రాంతి గౌడ్(6-52) ఆరు వికెట్ల విజృంభణతో ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది.కెప్టెన్ సీవర్ బ్రంట్(105 బంతుల్లో 98, 11ఫోర్లు) తృటిలో సెంచరీ చేజార్చుకోగా, ఎమ్మా ల్యాంబ్(68)అర్ధసెంచరీతో ఆకట్టుకుంది. క్రాంతి దూకుడుతో 8 పరుగులకే ఓపెనర్లు అమీ జోన్స్ (4), బ్యూమాంట్ (2) వికెట్లను కోల్పోయిన ఇంగ్లండ్‌ను సీవర్, ల్యాంబ్ ఆదుకున్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 162 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే 25 పరుగుల తేడాతో వీరు ఔట్ కావడంతో ఇంగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. అంతకముందు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ (102) సెంచరీతో టీమ్‌ఇండియా 50 ఓవర్లలో 318-5 స్కోరు చేసింది. కౌర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ కూడా దక్కింది.

## ప్రిక్వార్టర్స్‌లో సింధు

### చైనా ఓపెన్ టోర్నీ


బీడబ్ల్యూఎఫ్ చైనా ఓపెన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రిక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు.. 21-15, 8-21, 21-17తో టోమోకా మియాజాకి(జపాన్)పై ఉత్కంఠ విజయం సాధించింది. గంటపాటు జరిగిన పోరులో తన(15) కంటే మెరుగైన ర్యాంక్(6)లో ఉన్న మియాజాకిని సింధు చిత్తు చేసింది.ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో తొలి గేమ్ గెలిచిన సింధుకు రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో తన అనుభవాన్ని ఉపయోగిస్తూ సింధు గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి 21-13, 21-9తో జపాన్ జోడీ కెన్యా మితుహషి, హిరోకి ఒకామురపై అలవోకగా గెలిచి ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా 21-11, 21-16తో గిల్మోర్‌పై గెలిచి ముందంజ వేసింది.



# స్పోర్ట్స్

## అంతర్జాతీయ క్రికెట్‌కు రస్సెల్ గుడ్‌బై

### చివరి టీ20లో భారీ హిట్టింగ్..



**కింగ్‌స్టన్**

వెస్టిండీస్ బ్యాటర్ ఆండ్రే రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇవాళ అతను తన చివరి టీ20 మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో అతను సూపర్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఆఖరి మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. 15 బంతుల్లో 36 రన్స్ చేసి అతను ఔటయ్యాడు. 37 ఏళ్ల రస్సెల్ టీ20 కెరీర్‌లో 1122 రన్స్ చేశాడు. అతను 86 మ్యాచ్‌లు ఆడాడు. వాటిల్లో 163 స్ట్రయిక్ రేట్ ఉన్నది. రస్సెల్ తన టీ20 కెరీర్‌లో 61 అంతర్జాతీయ వికెట్లను తీసుకున్నాడు.సబినా పార్క్ మ్యాచ్‌లో విండీస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్లు కోల్పోయి 172 రన్స్ చేసింది. ఓ దశలో 98 రన్స్‌కే కీలకమైన అయిదు వికెట్లు కోల్పోయిన విండీస్‌ను రస్సెల్ ఆదుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేధించింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 16వ ఓవర్‌లో ఆ టార్గెట్‌ను అందుకున్నది. జోష్ ఇంగ్లిష్, కెమరూన్ గ్రీన్.. హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఆండ్రీ రస్సెల్ ఫీల్డింగ్‌కు వస్తున్న సమయంలో.. ఇరు జట్ల ఆటగాళ్లు అతని గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను ఆస్ట్రేలియా కైవసం చేసుకున్నది. దీంతో సిరీస్ ఆసక్తికరంగా మారింది.



# రొమాంటిక్‌గా తేజ సజ్జా, రితికా నాయక్..

## మిరాయి ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా . ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి . కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు.ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్.ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



## గత ఐదేళ్లుగా అందుకే సిల్వర్ స్క్రీన్ మీద కనిపించలేదు..

### అసలు నిజాలు బయటపెట్టిన నిధి


2018లో సవ్యసాచితో ఇండస్ట్రీకి పరిచయమై.. వెంటనే అఖిల్‌తో మిస్టర్ మజ్ను సినిమా చేసారు నిధి అగర్వాల్. ఈ రెండూ ఫ్లాపైనా కూడా ఇస్మార్ట్ శంకర్‌తో అమ్మడి రేంజ్ మారిపోయింది. ఈ సినిమా తర్వాత వరసగా ఆఫర్స్ వస్తాయనుకున్నా కూడా ఎందుకో బాగా స్లో అయిపోయారు నిధి.మధ్య హీరో అనే సినిమా చేసినా.. పెద్దగా వర్కవుట్ అవ్వలేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత తమిళ ఇండస్ట్రీపై ఫోకస్ చేసారు నిధి అగర్వాల్. అక్కడ ఆమెకు గుడి కట్టేంత ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. అయితే కోరుకున్న విజయాలు మాత్రం రాలేదు.అలాగని తెలుగును పట్టించుకోలేదని కాదు.. ఇక్కడ ఆమె కమిటైన సినిమాలు అలా ఉన్నాయి. ఒకటి పవన్ కళ్యాణ్.. మరోటి ప్రభాస్ సినిమాలు కావడంతో ఆమె చేతుల్లో ఏం లేకుండా పోయింది.పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు నిధి. ఈ సినిమాపైనే నిధి అశలన్నీ ఉన్నాయిప్పుడు. ఒక్కటి రెండూ కాదు.. కెరీర్‌లో ప్రైమ్ పీరియడ్ నాలుగేళ్లు రాసిచ్చేసింది ఈ బ్యూటీ. జూలై 24న విడుదల కానుంది వీరమల్లు. ఈ సినిమాతో తను పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని నమ్మకంగా చెప్తున్నారు నిధి.హరిహర వీరమల్లుతో పాటు రాజా సాబ్‌లోనూ నటిస్తున్నారు నిధి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు మారుతి దర్శకుడు. డిసెంబర్ 5న విడుదల కానుంది ఈ చిత్రం. ఇందులో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్‌తో కలిసి నటిస్తున్నారు నిధి. ఈ రెండు సినిమాలతోనే ఈమె టాలీవుడ్ ఫ్యూచర్ డిసైడ్ కానుంది.

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!

### – మహేష్, తారక్‌తో నటించాలని ఉందన్న దీపిక..!

రతుల చిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై 'స్పిరిట్' అవకాశాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లు అర్జున్, అట్లీ సినిమాకు సైన్ చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు. 'కల్కి 2898ఏడీ'లో ప్రభాస్.. అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కి చెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే.. దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు. టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.' అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావన రావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. గతంలో టాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే 'మహేష్' అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. 'మార్పు మంచిదే' అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.






## విడుదల తేదీ ప్రకటించిన విజయ్ ఆంటోని 'భద్రకాళి'

తమిళ నటుడు విజయ్ ఆంటోనీ హీరోగా వస్తున్న 25వ సినిమా 'భద్రకాళి'. ఈ సినిమాకు అరుణ్ ప్రభు దర్శకత్వం వహిస్తున్నారు. తమిళంలో 'శక్తి తిరుమగన్' పేరుతో విడుదల కానున్న ఈ చిత్రం తెలుగులో 'భద్రకాళి' పేరుతో రాబోతుంది. వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను 2025 సెప్టెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.ఈ చిత్రం పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. రూ. 190కోట్ల కుంభకోణం చుట్టూ నడిచే కథ ఇదని, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని, విజయ్ ఆంటోని పాత్ర డిఫరెంట్ షేడ్స్‌తో సాగుతుందని మేకర్స్ తెలిపారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492